క్లుప్తంగా

చర్యలు తీసుకోవాలి

ఇందల్వాయి: ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాల జాతీయ అధ్యక్షుడు పసుల రామ్మూర్తిపై చర్యలు తీసుకోవాలని ఇందల్వాయి మండల కమిటీ సభ్యులు పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో సంగెం కిష్టయ్య, నర్సయ్య, నామాల గంగాధర్, సాయిలు, భూమయ్య తదితరులు ఉన్నారు.

ఆక్రమణలు తొలగించకుంటే ఆందోళన

రుద్రూర్: ప్రభుత్వ స్థలాల్లో చేపడుతున్న ఆక్రమణలు తొలగించకుంటే ఆందోళనలు చేస్తామని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఓమయ్య హెచ్చరించారు. కెనాల్ బౌండ్రీలు, ప్రభుత్వ స్థలాల రక్షణకు కోటగిరి మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడారు. కొందరు కెనాల్ బౌండ్రి ఆక్రమించడంతో రైతాంగానికి పంటకు సాగునీరు అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఆక్రమణలకు పాల్పడిన వారికి నోటీసులు ఇచ్చి తొలగించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో వివిధ పార్టీల నాయకులు ఆనంద్, నవీన్, రాజు, రాములు, మిర్జాపురం సాయన్న, పోచిరాం, హవగిరిరావు దేశాయ్, సాయిలు, పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనులను పూర్తి చేయండి



బాల్కొండ: మెండోరా మండల కేంద్రంలో రోడ్డు విస్తరణ పనులు, సెంట్రల్ లైటింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌రెడ్డి కాంట్రాక్టర్‌ను కోరారు. ఆదివారం మండల కేంద్రంలో గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన పనులు ముందుకు సాగక పోవడంపై కాంట్రాక్టర్‌తో కలిసి పరిశీలించారు. ప్రభుత్వం నుంచి నిధుల సమస్య లేకుండా చూస్తామని వెంటనే పనులు పూర్తి చేయాలని కోరారు. స్థానిక వేంకటేశ్వర ఆలయంలో హైమాస్ట్ లైట్ ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

డైరీ ఆవిష్కరణ

పెర్కిట్: పెర్కిట్‌లో ఆదివారం ఎస్‌జీటీయూకు సంబంధించిన నూతన డైరీని కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి పొద్దుటూరి వినయ్‌రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో వెంకటరమణ, ప్రవీణ్, బంటు, ఆనంద్, సోమయ్య, నరేశ్, ప్ర వీణ్ గౌడ్, శ్యాం సుందర్, మధుసూదన్, మో హన్, నరేందర్, అరవింద్, ప్రదీప్, శ్రీనివాస్, బసంత్, రాజారామ్, నాయకులు పాల్గొన్నారు.

ఎల్‌వోసీ అందజేత



బాల్కొండ: కిసాన్‌నగర్‌కు చెదిన నిజామొద్దీన్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురికావడంతో ఆయన చికిత్స కోసం ప్రభుత్వం నుంచి మంజూరైన ఎల్‌వోసీని బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి కుటుంబ సభ్యులకు ఆదివారం అందజేశారు. ఆయన వెంట నాయకులు, బాధిత కుటుంబ సభ్యులు ఉన్నారు.

నేడు శివాలయంలో పూజలు

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని నవనాథ సిద్దుల గుట్టపై ఉన్న శివాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు ఆదివారం పేర్కొన్నారు. స్వామి వారి ఉత్సవ విగ్రహాలను ఆలయ పరిసర ప్రాంతాల్లో పల్లకీసేవ నిర్వహిస్తామని తెలిపారు.

కోతల పేరుతో పేదల కడుపు కొట్టొద్దు

- కాంగ్రెస్ కార్యకర్తలతో 'ఇందిరమ్మ' కమిటీలు
- బస్టాండ్‌ను అత్యాధునిక హంగులతో పునర్నిర్మించాలి
- స్పెషల్ ఫండ్ రూ.100 కోట్లు మంజూరు చేయాలి
- ఇన్‌చార్జి మంత్రికి ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ వినతి



మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే

సుభాష్‌నగర్: రేషన్‌కార్డుల జారీ ప్రక్రియలో ఆంక్షల పేరుతో కోతలు పెడుతున్నారని, ప్రతి పథకానికి రేషన్ కార్డు ప్రామాణికం కావడంతో కోతలు పెట్టి పేదల కడుపు కొట్టొద్దని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా ఇన్‌చార్జి మంత్రిని కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమలుపై జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఉమ్మడి నిజామాబాద్ జిల్లా సమన్వయ సమావేశానికి ఇన్‌చార్జి మంత్రి జూపల్లితో కలిసి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై మాట్లాడగా, మరికొన్ని సమస్యలను ఇన్‌చార్జి మంత్రికి వినతిపత్రం ద్వారా తెలియజేశారు. అర్బన్ నియోజకవర్గంలో కాంగ్రెస్ కార్యకర్తలతోనే ఇందిరమ్మ ఇళ్ల కమిటీలు వేశారని అన్నివర్గాల ప్రజలు, ప్రతిపక్ష నాయకులకు కమిటీల్లో అవకాశం కల్పించడం వల్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరుగుతోందని ఎమ్మెల్యే ఆరోపించారు. నియోజకవర్గంలో 11 ఏళ్లుగా ఒక్క ఇల్లు కూడా పేదలకు ఇవ్వలేదని, నాగారంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇళ్లు శిథిలావస్థలో ఉన్నాయన్నారు. వాటి మరమ్మతులకు సరిపడా నిధులు కేటాయించి నిబంధనలకు విరుద్ధంగా ఎంపిక చేసిన జాబితాను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అర్హులను ఎంపిక చేయాలని కోరారు. నియోజకవర్గానికి 3500 ఇళ్లు ఇస్తామని, మొదటగా స్థలం ఉన్న వారికే అని ప్రకటించడంతో కేవలం 1600 మంది మాత్రమే గుర్తించారన్నారు. అర్బన్ నియోజకవర్గానికి 7వేల ఇండ్లు మంజూరు చేయాలని, ఇదే విషయాన్ని అసెంబ్లీలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని గుర్తుచేశారు. రైతు భరోసా రూ.15వేలు ఇవ్వాలని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరుతో రైతు కూలీలకు ఎలాంటి ఆంక్షలు లేకుండా వర్తింపజేయాలని పేర్కొన్నారు.

అభివృద్ధికి సహకరించాలి

అర్బన్ నియోజకవర్గంలో ఉన్న బస్టాండ్ పూర్తిగా శిథిలావస్థలో ఉందని, ఆధునిక హంగులతో బస్టాండ్ పునర్నిర్మాణానికి నిధులు కేటాయించాలని మంత్రికి ఎమ్మెల్యే వినతిపత్రం అందజేశారు. వెయిటింగ్ హాల్, డిజిటల్ స్క్రీన్స్, పార్కింగ్, సెక్యూరిటీ వంటి సౌకర్యాలు కల్పించాలన్నారు. నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేయాలని, సీడీఎఫ్ నిధులు విడుదల చేయాలని కోరారు. సీడీఎఫ్‌తో పాటు రూ.100కోట్ల స్పెషల్ ఫండ్ మంజూరు చేయాలని మంత్రి జూపల్లి కృష్ణారావుకు విజ్ఞప్తి చేశారు.

బోరుబావి తవ్వకం



సిరికొండ: మండలంలోని మీరిబాయి తండాలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో బోరు బావిని ఆదివారం తవ్వించినట్లు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బానావత్ మోజీరాం తెలిపారు. బోరు బావి తవ్వకానికి ఎమ్మెల్యే భూపతిరెడ్డి నిధులు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. నందియ, శంకర్, దేవి, బాలకిషన్, చందర్, మాన్‌సింగ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు అన్నదానం



నిజామాబాద్ రూరల్: నగరంలోని ముబారక్‌నగర్‌లో ఉన్న వృద్ధాశ్రమంలో ఆర్‌బీవీఆర్‌ఆర్ సొసైటీ, అక్షయపాత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో వృద్ధులకు ఆదివారం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమానికి ఇటీవల అవార్డు పొందిన మిస్సెస్ ఇండియా తెలంగాణ బిందుప్రియ జైస్వాల్ హాజరై వృద్ధులకు అన్నదానం చేశారు. ఆలంబన చైర్మన్ రుక్మారెడ్డి, వాసు గౌడ్, బాసా వెంకట్ రాజు పాల్గొన్నారు.

వచనాలయాన్ని అందరికి అందుబాటులో ఉంచాలి

నిజామాబాద్ సిటీ: జిల్లాకేంద్రంలోని బాపూజీ వచనాలయం అందరికి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని వచనాలయ సభ్యుడు కోనేరు సాయికుమార్ అన్నారు. ఆదివారం నాందేవ్‌వాడలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాపూజీ వచనాలయ సభ్యత్వం రూ. 10 ఉన్నదాన్ని ఎవరికి అందుబాటులో లేకుండా రూ.3,750కు పెంచారన్నారు. ఏకపక్షంగా ఒకే కుటుంబానికి చెందిన 20 మందికి సభ్యత్వం ఇచ్చారని మండిపడ్డారు. ఎన్నికలు జరపవద్దని హైకోర్టులో కేసు వేసినా ఖాతరు చేయకుండా ఎన్నికలు చేపట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేసినట్లు సాయికుమార్ తెలిపారు.

వంతెనలతో తీరనున్న ఇక్కట్లు

- మూడు మండలాల్లో రూ. 32 కోట్లతో కొనసాగుతున్న పనులు
- వర్షాకాలం నిరాటంకంగా సాగనున్న ప్రయాణాలు



వెంగళ్‌పాడ్ వద్ద నిర్మించిన వంతెన

ఇందల్వాయి: హై లెవెల్ వంతెనలతో ప్రజల ఇక్కట్లు తీరనున్నాయి. గతంలో ఇందల్వాయి–ధర్పల్లి మార్గంలో వెంగల్‌పాడ్, లింగాపూర్‌తో పాటు ధర్పల్లి మండలం వాడి గ్రామం వద్ద, సిరికొండ మండలం గడ్కోల్ వద్ద లో లెవెల్ వంతెనలు ఉండేవి. వర్షాలు పడ్డ ప్రతిసారి ప్రజలు, ప్రయాణికులు వాగులు దాటేందుకు భయభ్రాంతులకు గురై ప్రయాణాలు సైతం వాయిదా వేసుకునే వారు. ప్రజల సమస్యలను గుర్తించిన ప్రభుత్వం లో లెవెల్ వంతెన వద్ద హై లెవెల్ నిర్మాణ పనులు చేపట్టాలని నిర్ణయించి నిధులు మంజూరు చేసింది. మూడు మండలాల్లో ఆర్‌అండ్‌బీ నిధులు సుమారు రూ. 32 కోట్ల నిధులతో మూడు చోట్ల పనులు కొనసాగుతుండగా లింగాపూర్ వద్ద పనులు ప్రారంభం కావాల్సి ఉంది. పూర్తి స్థాయిలో పనులు పూర్తయితే ప్రజలతో పాటు ప్రయాణికుల కష్టాలు తీరనున్నాయి.



గడ్కోల్ వద్ద నిర్మాణంలో ఉన్న వంతెన

గతంలో కష్టాలు ఇలా...

ఇందల్వాయి-ధర్పల్లి రోడ్డు మార్గంలో వెంగల్‌పాడ్, లింగాపూర్ వాగులు పొంగి పొర్లినప్పుడు వాహనాల రాకపోకలకు గంటల తరబడి అంతఃరాయం కలిగేది. దీంతో ప్రయాణికులు పక్క గ్రామాలైన నల్లవెల్లి, గౌరారం, గన్నారం, రాంపూర్, మల్లాపూర్, ఎల్లారెడ్డిపల్లె, లోలం గ్రామాల మీదుగా ప్రయాణించి గమ్య స్థానాలను చేరుకునే వారు. వాడి, గడ్కోల్ గ్రామాల వాగులు ఉధృతంగా ప్రవహించినప్పుడు సిరికొండ, హొన్నాజీపేట్, భీంగల్ మీదుగా ప్రయాణించి మండల, జిల్లా కేంద్రాలకు చేరుకునే వారు.

పనుల్లో జాప్యంపై ఆందోళన

వెంగల్‌పాడ్ వంతెనకు రూ. 5 కోట్లు, లింగాపూర్, వాడి వంతెనలకు రూ. 7 కోట్లు, గడ్కోల్ వంతెనకు రూ. 12 కోట్ల నిధులు మంజూరయ్యాయి. మూడు చోట్ల పనులు ప్రారంభమైనా నత్త నడకన సాగుతుండటం, లింగాపూర్ వాగు వద్ద ఇంకా పనులు మొదలు కాకపోవడంతో వర్షాకాలం మళ్లి తిప్పలు తప్పవేమోనని ప్రజలు, ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. ప్రారంభమైన పనులను వేగంగా ముగించాలని, లింగాపూర్ వాగుపై వంతెన పనులను వెంటనే ప్రారంభించాలని కోరుతున్నారు.

పనులు పూర్తి చేయాలి



మాది సిరికొండ మండలం గడ్కోల్. జిల్లా కేంద్రానికి చేరుకోవాలన్నా, జాతీయ రహదారికి చేరుకోవాలన్నా పనులు ప్రారంభమైన వంతెనలను దాటాల్సిందే. లేదంటే భీంగల్ మీదుగా ప్రయాణాలు సాగించాల్సి ఉంటుంది. లింగాపూర్ వాగు వద్ద పనులు ప్రారంభించి వానాకాలంలోపు పూర్తయ్యేలా అధికారులు కృషి చేయాలి.

– చిలుకూరి బాల్‌రెడ్డి, గడ్కోల్

అందుబాటులోకి తేవాలి

వెంగల్‌పాడ్ వంతెనతో పాటు ప్రారంభమైన వంతెనల పనులు వేగంగా పూర్తవుతున్నాయి. లింగాపూర్ వంతెన పనులు మార్చిలో ప్రారంభమయ్యే అవకాశాలు ఉన్నాయి. రానున్న వానాకాలం లోపు అన్ని వంతెనలు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి వచ్చేలా రోడ్డు భవనాల శాఖ కృషి చేస్తుంది.

– గంగాధర్, ఆర్‌అండ్‌బీ ఏఈ, ఇందల్వాయి

గ్రామీణ స్థాయి క్రీడలకు ప్రోత్సాహం

పెర్కిట్: రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ స్థాయి క్రీడలకు ప్రోత్సాహాన్ని అందిస్తున్నట్లు జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ మార చంద్రమోహన్ అన్నారు. ఆర్మూర్ మండలం ఇస్సాపల్లిలో ఐపీఎల్ సీజన్–3 క్రికెట్ పోటీల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు ట్రోఫీని అందజేశారు. క్రీడాకారులు పోటీల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో ఆర్మూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబా గౌడ్, వైస్ చైర్మన్ విఠం జీవన్, పార్టీ మండల అధ్యక్షుడు చిన్నారెడ్డి, నాయకులు పండిత్ పవన్, అమృత్ రావు, అనంత్‌రెడ్డి, సంతోష్, ముత్తెన్న, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమాలతోనే సమస్యలకు పరిష్కారం



ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

నిజామాబాద్ సిటీ: ఐక్య ఉద్యమాలతోనే సమస్యలకు పరిష్కారం లభిస్తుందని నాయకులు అన్నారు. సీఐటీయూ, ఏఐఏడబ్ల్యూయూ, ఏఐకేఎస్ మూడు సంఘాల ఆధ్వర్యంలో కార్మిక – కర్షక ఐక్యతా ర్యాలీని ఆదివారం నగరంలోని నాందేవ్‌వాడ నుంచి హమాల్‌వాడీ చౌరస్తా వరకు నిర్వహించారు. అనంతరం నాయకులు మూడ్ శోభన్, నూర్జహాన్, పెద్ది వెంకట్రాములు మాట్లాడుతూ.. కార్మిక-కర్షక నేతలు లేవనెత్తిన కోరికలు ఇప్పటివరకు నెరవేరలేదన్నారు. కేంద్రంలోని బీజేపీ కార్మిక వ్యతిరేక చర్యలను తిప్పికొట్టాలన్నారు. మూడు నల్ల చట్టాలను రద్దుచేసేవరకు పోరాటం చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు పల్లపు వెంకటేశ్, జె శంకర్ గౌడ్, రమేశ్ బాబు, గోవర్ధన్, లక్ష్మి, చామతి లక్ష్మి, విఘ్నేశ్ పాల్గొన్నారు.

మహిళలకు ఆటల పోటీలు



సిరికొండ: మండలంలోని గడ్కోల్‌లో ప్రగతిశీల మహిళా సంఘంఆధ్వర్యంలో మహిళలకు వివిధ రకాల ఆటల పోటీలను ఆదివారం నిర్వహించారు. సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు సత్తెవ్వ మాట్లాడుతూ.. మహిళలు పోరాటంలో కూడా ముందుండాలన్నారు. నేడు సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో వివక్షతకు గురవుతున్నారన్నారు. అనంతరం మహిళలకు ముగ్గులు, కుర్చీల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో రమ, పుష్పలత, పద్మ, మానస, లావణ్య, లత, గంగామణి, జమున, రామగంగు తదితరులు పాల్గొన్నారు.

వాహనదారులకు అవగాహన



సిరికొండ: రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా మండల కేంద్రంలోని పలువురు వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలపై ఎస్సై ఎల్‌రామ్ ఆదివారం అవగాహన కల్పించారు. తల్లిదండ్రులు మైనర్లు అయిన తమ పిల్లలకు నడపడానికి వాహనాలు ఇవ్వవద్దని సూచించారు. కాంగ్రెస్ నాయకులు సంతోష్‌నాయక్, గణేశ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక..



మోపాల్: నగర శివారులోని బోర్గాం(పి) 5వ డివిజన్ పద్మశాలి సంఘం 62వ తర్వ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జిందం దశరథ్, ఉపాధ్యక్షుడిగా గూడ నర్సింహులు, ప్రధాన కార్యదర్శిగా రచ్చ ఆనంద్, కోశాధికారిగా వేముల విశ్వనాథం, సహాయ కార్యదర్శిగా వేముల నర్సింహ స్వామి, ముఖ్య సలహాదారులుగా రచ్చ ఆంజనేయులు, రచ్చ నర్సయ్య, కుల పెద్దలుగా గంగుల రాజేశ్వర్, వేముల ఆంజనేయులు, గౌరవ అధ్యక్షుడిగా వేముల కిషన్ ఎన్నికయ్యారు. రెండేళ్లపాటు నూతన కమిటీ కొనసాగుతుందని అధ్యక్షుడు జిందం దశరథ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

మేరు సంఘం మండలాధ్యక్షుడిగా..



సిరికొండ: మేరు సంఘం మండల నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో నూతన అధ్యక్షుడిగా కొక్కు రవీందర్, ప్రధాన కార్యదర్శిగా రెబ్బ రమేశ్, కోశాధికారిగా రాంగిరి నారాయణ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో మండలంలోని మేరు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

హింగులాంబిక సేవాసమితి అధ్యక్షురాలిగా విజయలత



సుభాష్‌నగర్: నగరంలోని ఆదర్శనగర్‌లో ఉన్న హింగులాంబికా ఆలయానికి సంబంధించి హింగులాంబికా సేవాసమితి అధ్యక్షురాలిగా విజయలత మైస్కర్ ఎన్నికయ్యారు. ఆదివారం స్థానిక మందిరంలో నిర్వహించిన ఆమె విజయం సాధించారు. తన సేవలను గుర్తించి ఓటేసి మూడేళ్లపాటు అధ్యక్షురాలిగా సేవ చేసుకునే అదృష్టం కలిగించిన ఓటర్లకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తానని విజయలత పేర్కొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	80,900	వెండి(కిలో)	95,000
22 క్యారెట్స్	74,650	– నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	200
		లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	6	10	గాజరుగడ్డ	40	60
బెండకాయ	35	70	పచ్చిమిర్చి	50	80
జీరకాయ	50	90	దోసకాయ	30	50
దొండకాయ	30	50	ఆలుగడ్డ	20	40
బీర్నీసుకాయ	40	60	గోబిగడ్డ	10	20
కాకరకాయ	30	50	గోబిపువ్వు	20	40
వంకాయ	30	50	బీట్‌రూట్	30	50
పాలకూర	15	30	కరివేపాకు	60	100
మెంతికూర	20	40	చామగడ్డ	40	80
కొత్తిమీర	10	20	గోరుచిక్కుడు	40	80
పుదీనా	40	80	చిక్కుడుకాయ	40	80
క్యాప్సికం	40	60			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

- స్క్రీన్-1 సంక్రాంతికి వస్తున్నాం(తెలుగు)-11.00, 1.45,4.30,7.25, 10.20
- స్క్రీన్-2 గేమ్‌ఛేంజర్ -1.10,7.35 10.35; డాకు మహారాజు(తెలుగు)-4.30
- స్క్రీన్-3 డాకుమహారాజు(తెలుగు)-11.00, 7.35,10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

- స్క్రీన్-1 సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు)- 10.10, 1.10, 4.10, 7.10, 10.10
- స్క్రీన్-2 డాకు మహారాజు (తెలుగు)- 10.20, 1.25, 7.35, 10.40; ఎమర్జెన్సీ(హిందీ)-4.30
- స్క్రీన్-3 గేమ్ ఛేంజర్(తెలుగు)- 12.00, 3.20, 6.40; ఎమర్జెన్సీ(హిందీ)-10.00
- స్క్రీన్ -4 ఎమర్జెన్సీ(హిందీ)-12.00; ఆజాద్(హిందీ)-3.05, 10.15; పుష్ప-02(తెలుగు)-6.10

లలితామహల్ గేమ్ ఛేంజర్(తెలుగు)
దేవి డాకు మహారాజు(తెలుగు)
నటరాజ్ సంక్రాంతికి వస్తున్నాం(తెలుగు)
విజయ్ సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు)

అ'పూర్వ' సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న న్యాల్‌కల్ జెడ్పీ ఉన్నత పాఠశాల 2000-01 బ్యాచ్ పదోతరగతి విద్యార్థులు

నిజామాబాద్ అర్బన్/ మోపాల్: నగరంలోని మోడ్రన్ పబ్లిక్ స్కూల్‌కు చెందిన 2003–04 పదోతరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. నాటి మిత్రులు అందరూ ఒకే చోట కలవడంతో సంతోషం వ్యక్తం చేశారు. గురువులను ఘనంగా సన్మానించారు. మోపాల్ మండలంలోని న్యాల్‌కల్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో 2000–01లో పదోతరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. విద్యార్థులు ఒకే వేదికపై కలుసుకుని ఆత్మీయంగా పలుకరించుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. నగరశివారులోని బోర్గాం (పి) జెడ్పీ ఉన్నత పాఠశాలలో 1992–93లో పదోతరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. నాటి విద్యార్థులు అందరూ ఒకే చోట చేరడంతో సంతోషం వ్యక్తం చేశారు. గురువులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



బోర్గాం(పి) జెడ్పీహెచ్‌ఎస్‌లో..



సమ్మేళనంలో పాల్గొన్న మోడ్రన్ పబ్లిక్ స్కూల్ 2003-04 బ్యాచ్ పదోతరగతి విద్యార్థులు